# దెబ్బకి దెయ్యం జడుస్తుంది;

## శ్రీ భమిడిపాటి రామగోపాలం

వంటింట్లోంచి సామానుగదిలోకి విసురుగా వెళ్తోంది అమ్మ. నాన్న కుర్చీలో కూచుని అటు వేపన్నా చూడలేదు. అమ్మకి ఉడుకుమోత్తనం వేసింది.

"ఇంక నే నీ కాపరం. చెయ్యలేను." అంది.

"ఏం? అంత చెయ్యలేని పరిస్థితేమొచ్చింది?" అన్నారు నాన్న వేళాకోళంగా.

"మీకంత వెక్కిరింతగానూ వెటకారంగానూ వుంది మరి. ఉండండి, మధ్యాన్నం కాఫీ తాగుదురు గాని!"

"ఏమొచ్చిం దిప్పుడూ?"

"మామూలు గిన్నె గదా అని పొయ్యి మీద పాలు పెట్టి నీళ్లు తోడుకొచ్చేలోగా సగం పాలు నిప్పులో కలిసిపోయేయి."

"అదేం జేస్తోందక్కడ? పొంగుతూంటే చూస్తూ కూచుందా?"

చెల్లి గోడవారనించి బైటికొచ్చి "పొంగలేదు నాన్నా! గిన్నెకి కన్నం వుంది; కారిపోయినాయి." అంది.

"ఆ చిన్న గిన్నెందుకు పెట్టేరూ? కారుతుందని తెలీదా? కొత్తా యేమిటి రోజురోజుకీను!"

"ఆ గిన్నె పెట్లేదు నాన్నా! పెద్దగిన్నె పెట్టేం."

"పెద్దగిన్నె కూడా కన్నంపడ్డదీ?"

"ఒక్క పెద్దగిన్నెకే యేమిటి? ఇంట్లో వున్న ప్రతీ గిన్నెగిండీ, ముంతా తప్పేలా అన్నీ / కన్నాలు లేనిదీ చెడిపోనిదీ ఒక్కటి లేదు; ఏనాటి సంసారం చెప్పండీ! నా పెళ్లినాటి గిన్నెలవి. కన్నాలు పడకేం జేస్తాయ్? కొనండీ అంటే కొనరు!"

"కొను కొనంటే యెక్కణ్ణిం చొస్తుంది డబ్బు? తిండికే చాలకండా వుంది ఎక్కడలేందీను!" అని నాన్న పెరట్లోకి వెళ్లారు.

తమ్ముడు బజార్నించి ఇప్పుడే వొచ్చాడు.

"ఏమిటి తెచ్చేవురా?" అంది అమ్మ.

"అరటికాయలు పావలాకి మూడు-బాగు లేవని వంకాయలు పట్టుకొచ్చేను వీశ అయిదణాలనర. తక్కినవన్నీ నువ్వు చెప్పినవి తీసుకొచ్చేను." అన్నాడు తమ్ముడు.

"ఆ వెనక నెవరు?" అన్నాడు వీడు.

"ఇత్తడిగిన్నెలూ కళాయి గిన్నెలూ అతుకుతాట్ట. అవతల వీధంట వెళ్తూంటే తీసుకొచ్చేను."

"ఎందుకూ?"

"గిన్నెలన్నీ కన్నాలు పడిపోయేయంటున్నావు రోజూ / నాన్న కొత్తగిన్నెలు కొనడానికి డబ్బు లేదంటారు. పోనీ మరామత్ చేయిద్దామని!"

"ఎంతా బావుందిరా!" అంది అమ్మ.

"మన వీధిలో కూడా కేక వేశాట్ట. వినపడలేదేమో ననుకుని తీసుకొచ్చేను."

"ఆ! మీ నాన్నగారికి సంసారంమీద ఆ మాత్రం శ్రద్ధే వుంటే యిలా వుండడమేం?"

ఇంతలో నాన్నొచ్చేరు.

"ఇంకా యెంత శ్రద్ధ కావాలే?" అన్నారు.

"ఊరుకుందురూ చాలు! ఒక్క పిసరు పట్టించుకోరు! వాడు నయం మీకంటేను! అవతల వీధిలోంచొస్తూంటే తీసుకొచ్చేట్ట, బిందెల మరామత్తుల వాణ్ణి!"

మరామత్తులవాడు లోపలికొచ్చి వాడి చేతులో అదివరకునించీ వున్న గిన్నె నక్కడ పెట్టి "హాయ్ బాపా!" అన్నాడు.

"మరైతే ఆ గిన్నెలూ అవీ పట్రండే, చూస్తారేమిటి?... ముక్కలు తీసి ముక్కలు వెయ్యాలి కొన్నిటికి. వెయ్యగలవా?"

"యేస్తాం బాబూ! సూపియ్యండి."

అమ్మ చెల్లీ లోపలికెళ్లేరు.

"ఎక్కడ పెట్టేవు మకాం?" అన్నాడు వీడు.

"చెరువుగట్టుమీద బాబూ:"

"ఎందరు మీరు?"

"ముగ్గురమండి."

"నీ పేరు?"

"గౌతం లచ్చుమయ్య బాబూ."

"రాయరా చిన్నా ఆ పేరు!

తమ్ముడు రాశాడు.

"కళాయి వెయ్యడాని కెలా పుచ్చుకుంటావ్?" అన్నాడు వీడు.

"గిన్నెనిబట్టుంటది బాబూ!"

చెల్లి ఓ చేత్తో దస్తాగిన్నె ఓ చేత్తో గంగాళమూ పట్టుకొచ్చింది. అక్కడ పెట్టి మళ్లా వెళ్ళబోతూంది.

ఆ గంగాళ మెందుకే?" అన్నారు నాన్న.

"అమ్మ పట్టికెళ్లమంది." అని చెల్లి వెళ్లిపోయింది.

"అమ్మ పట్టికెళ్లమనదూ మరీ! ఆలోచన వుంటే యింకేం కావాలి? వెర్రి కుదిరింది రోకలి తే తలకి చుట్టుకుంటా నన్నాట్ట!"

అమ్మ ఓ చేత్తో ఇత్తడిగిన్నెలు రెండూ ఓ చేత్తో బిందే పట్టుకొచ్చింది.

"ఆ గంగాళం దేనికే పట్టికెళ్లమన్నావుట? వేషం వొచ్చినట్టుగాను!"

"బావుంది. గంగాళం ఉండొద్దుటండీ? నీళ్లు దాంట్లోనే వాడుకుంటున్నామాయె. సగం పొయ్యగానే సరి అక్కడో కన్నం. కారిపోతూను!"

ఈలోగా మరామత్తులవాడు గంగాళాన్ని పరిశీలించి, "దీనికి రూపాయిన్నరా తది బాబయ్యా?" అన్నాడు.

"సరిపోయింది. అలా అయితే ఈ గిన్నెలన్నిటికీ కలిపి నా నెలజీతం చాలదేమో / అది వెనక్కి పెట్టే! చాలు!" అన్నారు నాన్న.

"వెనక్కి పెడితే యెలాగండీ, నీళ్లు తోడిపెట్టేందుకేం లేకుండాను!"

"కాగు ఏమయింది?"

"కాగు మరి పొయ్యిమీద ఉండొద్దేమిటి?"

"అంతలా పొయ్యిమీద ఒకటిపై ఒకటి పెట్టిందుకు మనం కాదు. నీకొడుకులు ఉద్యోగాలు చేస్తున్నప్పుడు చూద్దాం లేదు. తియ్యవే అమ్మాయి అది!"

చెల్లి దాన్ని వెనక్కి తియ్యబోతోంది. అమ్మ మధ్యదాన్లో పట్టుకుని "దీనికి రూపాయిన్న రెందుకోయ్?" అంది మరామత్తుల వాడితో.

వాడు గంగాళం పుచ్చుకుని "ఇక్కడ ఒకటి అతకాల బాబూ, ఇక్కడ సిన్న కన్నం వుంది. రెండతుకులైనయి. ఇదిగో ఈ అడుగుని ముక్క తీసి ముక్క

# కాని పారిపోతుందా?

య్యాల బాబూ. మొత్తం మూడు." అన్నాడు.

"మూడింటికీ రూపాయిన్నరా?" అన్నాడు తమ్ముడు.

"అవుతాది బాబూ."

"చాల్చాలు వెనక్కుంచు. రూపాయిస్తే గోలెం వొస్తుంది దాంట్లో దాచుకుందాం నీళ్లు." అన్నారు నాన్న.

"బాగుంది బాబు; గోలెంకొంటే మా తరం గంగాళం సాటొస్తదా?" అన్నాడు మరమ్మత్తులవాడు.

"ఒస్తే వొచ్చింది లేకపోతే లేదు. ఉంచు."

"బాగుందండీ మంకుపట్టు?" అంది అమ్మ.

"కళాయికూడా యేస్తాం రూపాయిన్న ఇచ్చిండి బాబయ్యా!"

"కళాయీ వొద్దు ఏమీ వొద్దు."

"అమ్మాయిగోరికి పెళ్లౌతది; పులు పొందుతారు. యేయించుకోండి బాబూ!"

"బాగా చెప్పేవు!" అంది అమ్మ.

"పెళ్ళయితే అప్పుడు చూసుకుందాంలే. ముందది వొదులు. లేకపోతే రూపాయిస్తాను దాన్ని మూడుకన్నాలూ కప్పి కళాయి పెసెయ్." అన్నారు నాన్న.

"అరణా లిప్పించండి బాబూ!"

"రూపాయిమీద మరోదమ్మిడీ లేదు!"

"పోనీ పావలిచ్చిండి."

"ఊఁ హుఁ."

"సరే యిలాగియ్యండి."

"అవును దానికా మూడోకన్నం ఎలా పడిందర్రా ఆ అడుగునీ?" అన్నారు నాన్న అందర్తోనూ కలిపి.

"చిట్టిగాడు నేల పెట్టి ఈడ్చేడు నాన్నా!" అంది చెల్లి.

"వెధవ! దున్నపోతులా ఈడ్చేలెందుకో! అయినా వాడికా గంగాళంతో పనేమొచ్చిందీ? మీ అందరికీ బద్ధకాలయి!"

"ఊఁ, ఊఁ, ఈ గిన్నెలు చూడు!" అని అమ్మ ఒక శేరు గిన్నే దస్తాగిన్నే యిచ్చింది.

"కలాయిగిన్నె లేనండి."

"అవును. కన్నాలున్నాయి చూడు."

"ఈశేర్గిన్నె పాడైపోయిందమ్మా."

"మరిబాగుపడదంటావేమిటి?" అన్నాడు తమ్ముడు.

"ఎందుకు బాగుపడదూ? డబ్బెక్కువౌతుందనడానికి ఫస్టుసైన్ అది!" అన్నారు నాన్న.

"బాగా చెప్పేరు!" అంది అమ్మ.

తమరలాగంటే యెలా బాబూ! ఈ గిన్నొకపాలిసిత్తగించండి. ఈ యడుగంతా జల్లిడ నాగుంది. శేకంతా తీసి మరోశేకెయ్యాల. శేవ పిరుమయిపోనాది బాబూ."

"అదంతా నాకు తెలీదు. దాన్ని బాగుచెయ్యడానికెంతవుతుంది?"

"అరణా లొద్ది బాబూ."

"హూశ్ అరణా లేనా?" అన్నాడు తమ్ముడు.

"అరణాకేనా అంబూర్ప! నీకేం తెలుస్తుంది? ఒక్క దమ్మిడీ సొంతంగా ఆర్జిస్తే అప్పుడు తెలుస్తుంది. పావలా చేసుకో అబ్బీ."

"కుదర్దు బాబూ, తమరిలా తగ్గిస్తారనే బేరమాడకండా సెప్పేశాను."

"ఆ దస్తాగిన్నో?" అన్నాడు వీడు.

దస్తాగిన్నెలో తలదూర్చి చూశాడు మరమ్మత్తులవాడు. "దీనికేం లేదు బాబు!" అన్నాడు.

"పైనించిచూడు. మైనం ముద్దవుంటుంది" అంది చెల్లి.



వాడు పైనించి చూసి "అబ్బో! పెద్ద కన్నమే బాబూ!" అన్నాడు పైనం ముద్ద తీస్తూ.

"అదే, సెత్తి కెక్కడం అంటే! పెద్ద కన్న మెక్కడ?"

"కన్నం సిన్నదేగాని పగులు సూడండి బాబయ్యా, సుట్టు సుట్టేసినాది. ముక్కాయ్యాల."

ప్రతిదానికి ముక్కాయ్యాలంటావేం?" అంది చెల్లి.

"ముక్కాస్తే డబ్బెక్కువోస్తుంది!" అన్నాడు తమ్ముడు.

"దానికెంతౌతుంది?" అన్నాడు వీడు.

"అర్ధ రూపాయౌద్ది బాబయ్యా."

"ఈబిందె చూడు. దీనికి అడుగునో చిన్న కన్నం ఈమెడదగ్గ రోటి. మరి దీనికి వేరే బేరం ఆడక, మొత్తం అన్నిటికీకలిపి ఎంతౌతుందో చూడు." అంది అమ్మ.

మరామత్తులవాడు బిందె చూసి కింద బెట్టాడు. తరవాత లెక్కపెట్టుకుని "అంతా రెండుమ్ముప్పావలౌద్దిబాబయ్యా." అన్నాడు.

"ఎంతా?"

"పావల్తక్కువ మూడు!"

"రెండ్రూపాయ లిస్తాను."

మరామత్తులవాడు నవ్వాడు. "అన్నీ ఎరిగున్నోరు తమరే అలాగంటే లా బాబయ్యా?"

"కాపోతే మరో పావలా వేసుకో. అంతే." అంది అమ్మ.

"కిట్టదమ్మా, గంగాళానికి రూపాయిస్తామని తమరే గదా అంటిరి! మరి మిగిల్నయియ్యన్నిటికీ కలిపి రూపాయి పావలా?"

"ఏం, చాల్దా?" అన్నాడు వీడు.

"రెండున్న రిచ్చిండి బాబయ్యా!"

"సరే పట్టికెళ్లనీండి?" అంది అమ్మ. మళ్లా ఎన్ని గంటల కొస్తావు?"

"ఓగంటలో యిచ్చేను బాబూ!"

"ఏంరా చిన్నా, ఎడ్రస్ రాశావా?" అన్నాడు వీడు.

"రాసేను నాన్నా!"

"ఏమని రాసేవు?"

"యాతం లచ్చుమయ్య, బిందెల మరామత్తువాడు; చెరువుగట్టుమీద. అని రాశాను."

"గంగరాయిసెట్టుకింద అని కూడా రాసుకోండి బాబయ్యా."

"ఆఁ. రాయరా - ఇదుగో ఒక బిందె; ఒక దస్తాగిన్నె, ఓ గంగాళం, ఓ రేకుగిన్నె, ఒక కూరగిన్నె మొత్తం ఐదు. ఇవికూడా రాయి. ఇవ్వవలసిన డబ్బు రెండున్నర అని కూడా రాయి." అన్నారు నాన్న.

అమ్మా చెల్లీ లోపలి కెళ్లేరు.

మరామత్తులవాడు నిలబడి తలకి దస్తాగిన్నె బోర్లించుకున్నాడు. అది తలని పూర్తిగా మూసింది. కిందబెట్టి కర్రకి రెండుపక్కలా రెండు బిందెలు తగిలించి బుజాన వేసుకున్నాడు. చిన్నగిన్నెలు రెండూ గంగాళంలో పడేసి రెండోచేత్తో పట్టుకున్నాడు. "బాబూ! ఆ గిన్నె బుర్ర మీద బోలించండి." అన్నాడు.

తమ్ముడు అవకతవగ్గా దాన్ని బోర్లించాడు. అనుకోకుండా అది ఏటవాలుగా పట్టింది. దాంతో తలకి ఫిట్‌గా ఉందది. "మా మంచిటోపీ బాబయ్యా!" అన్నాడు.

"టోపీలాగే వుందిలే ఆ అంచూ అదీని!" అన్నాడు తమ్ముడు.

* * * *

సైకిలు ఇంట్లోపెడుతూ తమ్ముడు నాన్నని చూసి "సాయంకాలం అయిదింటికి వొస్తా నన్నాడు నాన్నా!" అన్నాడు. జేబురుమాలుతో చెమట తుడుచుకున్నాడు.

"ఇప్పుడు రమ్మనలేక పోయినావా, సైకిలుమీద?"

"రమ్మన్నానుగాని పనుందిట. రాలే నన్నాడు....అవునుగాని చెరువుగట్టుమీద గంగరావిచెట్టుకింద ఎవరూ లేరు నాన్నా!"

"అంటే?"

"బిందెల మరామత్తువాడు నాన్నా! అక్కడ లేడు!"

"అందుకా యింకా తేలేదు! ఓ గంటలో యిస్తానన్నవాడింకా రాలేదేమా అని చూస్తున్నాను." అంది చెల్లి.

"అదికాదిపుడు ప్రశ్న! వాడవి పట్టుకుని ఎక్కడికేనా ఉడాయించేసేడేమో అని!"

"ఏమో!" అన్నాడు తమ్ముడు.

"ఛఛ, అలా పట్టుకుపోతాడా?" అన్నాడు వీడు.

"నీకేం తెలుసు, వెధవలు! పట్టుకు పోయినా పోతారు."

"అయితే వాడు దొంగా?" అంది చెల్లి.

"దొంగ అని ముఖం మీద రాసి వుంటుందా ఏమిటి? దొంగలు మటుకు మనుషులు కారా?" అన్నారు నాన్న.

"అంత ధైర్యం ఉంటుందా నాన్నా?" అన్నాడు తమ్ముడు.

"ఏమోరా వెధవలు! అవును గాని చెరువుగట్టు అంతటిమీదా లేరా లేక ఆ చెట్టుకిందే లేరా?"

"ఏమో, చెట్టు ఈ కొసనికదూ వుంది; తిన్నగా సైకిలు తొక్కుకుంటూవొచ్చి అతాత్తుగా అక్కడ జ్ఞాపకమొచ్చి చూసే సరికి అక్కడ పిట్టమనిషి లేడు! అధమం వాళ్లు లేచిపోయిన ఆ నమాళ్లూ లేవు."

"పోనీ మరోమాటు ఆ సైకి లేసుకువెళ్లి గట్టంతా ఓమాటు చూసి అక్కడ వాడు లేకపోతే పోలీసు స్టేషన్లో వాడి పేరూ అదీ చెప్పిరా!

"వాడి పేరుమాత్రం తప్పుడు పేరు కాకూడదా యేమిటే?" అన్నాడు వీడు.

"అదీ నిజమే నాన్నా! అలాటివాడయితే పేరు కరెక్టయింది చెప్తాడేమిటి?" అన్నాడు తమ్ముడు.

అమ్మ, చిట్టిగాడూ వొచ్చారు.

"ఏమిటే? ఎక్కణ్ణించి వుత్తరం?" అంది అమ్మ.

"ఉత్తరం కాదమ్మా!" అంది చెల్లి.

"ఉత్తరమంటావేం వీడూ?" అని చిట్టిగాడిమీద చెయ్యి ఆచింది అమ్మ.

"ఉత్తరమూ కాదు పత్తరమూ కాదు. ఆ గిన్నెలూ బిందెలూ పట్టికెళ్లేడే, వాడు ఆ చెప్పినచోట లేడు!" అన్నారు నాన్న

"అయ్యో పాపమా! అయితే ఎక్కడికి పోయినట్టు?"

"ఏమో తెలీదు. ఆడే పోలీస్ స్టేషన్లో చెప్పి రమ్మంటున్నాను. అంటే పేరు తప్పుది చెప్పేడేమో అంటున్నాడు."

"దొంగవెధవ! ఎంతపని చేసేడండీ! దిక్కుమాలిన వెధవ! తీరిగూర్చుని సంసారమంతా వీడి మొహాన మంట బెట్టాను! అయ్యో నా తెలివా! ఎటు పోయినాడో ఓమాటు చూడండ్రా! ఏమిరా పెద్దవాడా అలా నించుంటావు - వెళ్లి ఓమారు చూడ్రాదురా?" అంది అమ్మ.

"ఏం జెయ్యమంటావమ్మా!" అన్నాడు వీడు.

"ఏం జెయ్యడమేమిట్రా, ఓమారు అలా వెళ్లరా ఆ సైకిలుమీద!"

"వెళ్లొచ్చినవాడు చెబుతున్నాడు గదుటమ్మా!"

"అప్పుడే ఓమాటు వెళ్ళి రావడం అయిందా ఏమిటి?"

"వెంకటేశ్వర్లుని పిల్చుకురమ్మని పంపించేను. అలా చెరువుగట్టుమీం చొచ్చేట్ట. ఆ గంగరావి చెట్టుకింద లేట్ట."

"ఎవరు వెళ్ళేరు?"

"నేను." అన్నాడు తమ్ముడు.

"ఒరే చిన్నా!" నాన్న పిల్చారు.

"ఆఁ."

"మరిక్కడ డిస్కవర్ వల్ల లాభం

(42-వ పేజీ చూడండి)

# దెబ్బకి దెయ్యం జడుస్తుంది; కాని పారిపోతుందా?

(10 వ పేజీ తరువాయి)

లేదు. వెళ్లి ఆ పోలీస్ స్టేషన్లో చెప్పరా!"

"కాదు నాన్నా!"

"మరేమిటి?"

"వాడు వాట్ని పట్టుకుపోయేడు."

"అవును. అలా అని ఊరుకోగలమా?"

"పోలీసుతో చెప్పి లాభం లేదు. ఊళ్లో నాలుగుమూల్లా కావలిస్తే వెతికొస్తాను."

"ఈ యెండలోనా?" అంది అమ్మ.

"ఎండా లేదు వానా లేదు. వెళ్లడమే. అణాలా దమ్మిడీలా, ఊరికే విడిచిపెట్టెయ్యడానికి? తాతల్నాట్నించీ వొస్తున్న సొమ్ము." అన్నారు నాన్న.

"ఇన్నాళ్లూ మనకి రుణం ఉంది వాడుకున్నాం."

"ఆ అపశకునం మాటలే ఆడకండి. చిన్నా, వెళ్లి ముందు నాలుగుచోట్లా వెతుకు. తరవాత వాడి ఆనమాళ్ళు అవీ పోలీస్ స్టేషన్లో చెప్పిరా." అన్నారు నాన్న.

చిన్నబాబు సైకిలు తీసుకెళ్తున్నాడు.

"ఒరే, కావలిస్తే ఆ నోటుబుక్కు తీసుకుపో. మళ్లా అక్కడ జ్ఞాపకం రాకపోతే కష్టం."

"జ్ఞాపకం ఉంది."

తమ్ముడు వెళ్లిపోయాడు.

"ఏందారమ్మా నాకు! పిడికుచ్చుల్లాంటి సామాను. చిన్న చిన్న కన్నాలుంటే మాత్రం ఏదో వాడుకయిపోతూంటే కోతిలాగ వాడి యెదాన్న కొట్టేం!" అంది అమ్మ.

"ఊరుకుంమా, ఇంక నీ గోల పడాలి!" అన్నారు నాన్న.

"అన్నీ కలిపి ఎన్ని రూపాయలుంటాయి నాన్నా!" అన్నది చెల్లి.

"అవిప్పుడు కొనడానికి మనలాంటివాళ్లెవరూ లాభం లేదు...వాడు చూశా, వెళ్లిపోయేటప్పుడు మా మంచి టోపీ! అన్నాడు!"

"జౌనాను." అన్నాడు వీడు.

"వెధవ యింత వుద్దేశం ఉంటుందని మనకేం తెలుసూ? యిదా టోపీ అంటే అర్థం?" అన్నారు నాన్న.

"టోపీ యేమిటే?" అంది అమ్మ.

"వాడు, గిన్నెలూ అవీ పట్టుకుపోతున్నప్పుడూ దస్తాగిన్నె నెత్తిమీద బోర్లించుకుని, మా మంచి టోపీ - అన్నాడు! అదీ వాడి వుద్దేశం!"

"మరి ఉత్తిదేనన్నాన్నా! మరి వాడు రాడు!" అన్నాడు వీడు.

"కాని దొంగతనం చెయ్యడానికి మా గొప్ప వుపాయం కనిపెట్టేడు సుమా! ప్రతీ వాడూ నమ్మి వస్తువిస్తాడు. ఈడాయించేయవచ్చు." అన్నారు నాన్న.

"సరిపోయింది." అంది అమ్మ.

వీధిలోంచి ఎవరో వచ్చారు.

"ఏమిటి చేస్తున్నారు?" అంటూ వచ్చిందావిడ.

"ఏమీ లేదమ్మా. పొద్దున్న గిన్నెలూ బిందెలూ బాగుజేస్తానంటూ ఓ దొంగవెధవ వొస్తే వాడికి ఓ బిందే ఓ గంగాళం ఓ మూడు గిన్నెలూ యిచ్చేం. అవి పట్టుకు వాడెక్కడికో పారిపోయాడు. అన్నీ అయినాక అనుకుంటున్నాం." అంది అమ్మ.

"ఎన్ని, ఎన్ని?" అంది ఆవిడ.

"ఎన్నయితే నేమమ్మా? ఓ నూరూ నూటపాతిక రూపాయల సొమ్ము ఆ వెధవకి సమర్పించుకున్నాం. ఇక్కడే చెరువుగట్టు మీదే వుంటానన్నాడు. వెతికితే కనపడ్డు."

"ఆ యెర్ర జుబ్బావాడేనా, తలపాగా తెల్లటిది!"

"ఆఁ - వాడేనమ్మా!" అంది అమ్మ ఆశగా.

"మీకూ చేశాడూ, సరి!"

"ఏమమ్మా అలా అంటున్నారు?"

"నేనూ ఓ బిందె యిచ్చానులెండి. మా అల్లుడితో ఓ అరగంటలో వొచ్చేస్తానన్నాడు. ఇక్కడే చెరువుగట్టుమీదే వుంటానన్నాడు. మా అల్లుడు వెళ్లి చూస్తే కనపడ్డు. అన్ని వీధులూ వెతికొచ్చేట్ట."

"మీరేం అంత చీమకుట్టినట్టు మాట్లాడతారు? విచారం లేదా?" అన్నాడు వీడు.

"లేకపోవడమేం? ఉంది. చెప్పుకుంటే యేం లాభం పోయిన తరవాత?" అందావిడ.

"బాగా చెప్పారు! మరేమిటి సంగతులు? ఏం పనిమీదొచ్చారా, రండి లోపలికి!" అంది అమ్మ లోపలి కెళ్తూ. చెల్లి కూడా వాళ్లతో లోపలి కెళ్లింది.

మరో అయిదు నిమిషాల్లో చెల్లి కాఫీ పట్టుకొచ్చింది.

"చూశావురా బాబూ, కాఫీ నల్లగా వుంది!"

"పాల్లేవు నాన్నా, ఉన్నవన్నీ పోసినా యిలాగే వుంది!" అంది చెల్లి.

"అది గాదు. పొద్దున్న దింతోనే కదా ఈ గిన్నెలు పోవడం ఆరంభమైంది అని!"

"అంటే?" అంది చెల్లి.

"పాలు గిన్నెలో పోసి పొయ్యిమీద పెడితే కారిపోయాయి. తరవాతనే గదా ఆ వెధవొచ్చాడు!"


వీధిలో తమ్ముడి అలికిడి అయింది. సైకిలు ఇంట్లో పెడుతూ "ఒక్క పోలీసు స్టేషనుకే వెళ్లేను. మిగతా వీధులు తిరగలేదు. వాడెలాగా దొంగని నాకు తెలుసు" అన్నాడు.

అలికిడి వినో, లేక కలిసి చేసేపని అయిపోనో, అమ్మ, ఆవిడ స్నేహితురాలూ వొచ్చేరు.

"ఏంరా బాబూ, ఎక్కడికెళ్లొచ్చేవు?" అంది అమ్మ.

"పోలీసుస్టేషను కెళ్లి వాడి ఆనమాళ్లు చెప్పొచ్చాను. అదంతా తిరగడం దండుగనిపించి వొచ్చేశాను."

"మంచిపని చేశావు నాయనా, ఒకవేళ తిరిగినా లాభం ఉండదు. మా అల్లుడు ఊరంతా తిరిగి తిరిగి యిప్పుడొచ్చేడు." అంది ఆవిడ.



"మీ అల్లుడేందుకు......" అంటున్నాడు తమ్ముడు.

"వాళ్లవి పోయేయిట!" అన్నాడు వీడు.

"వాళ్లకి పెట్టేడు టోపీ!" అన్నారు నాన్న.

"ఒరే చిన్నా! మనింటిదగ్గిర, నువ్వు వాడి బుర్రమీద దస్తాగిన్నె బోర్లించాక 'మా మంచి టోపీ' అనలేదురా వాడు?"

"అంటే?"

"అదే! మనల్ని చెప్పి టోపీ కొట్టాడు!"

*　　*　　*

తలుపుతోసి నాన్న లోపలికొచ్చేరు. ఆ చేత్తో రెండో తలుపు కూడా తోసి "రా!" అని ఎవరినో ఆజ్ఞాపించారు. వీడూ తమ్ముడూ "మరామత్తులవాడు కాబోలు" అన్నట్లు ఒకళ్లవే పొకళ్లు చూసుకున్నారు.

కాని వచ్చిన వ్యక్తి మరామత్తులవాడు కాదు.

"ఒరే మీ అమ్మని పిలు."

తమ్ముడు వెళ్లాడు.

"దింపు."

నాన్న తీసుకొచ్చిన మనిషి నెత్తిన ఒక గోలెం ఉంది. ముగ్గురూ కష్టపడి దింపారు. గోలెంలో ఇత్తడి గిన్నెలూ, బిందె, కొత్తవి ఉన్నాయి.

అమ్మా చెల్లీ చిట్టిగాడూ వొచ్చారు.

"ఇవేమిటండీ యివన్నీను! అయ్యో నా భాగ్యమా! ఇవన్నీ యెందుకండీ కొన్నారూ?" అంది అమ్మ

నాన్న కూలివాడికి డబ్బులిచ్చి పంపేశారు.

"మాశావురా పెద్దాడా,—దేనికీ గిన్నె లేదు; కొనండీ అని రోజూ యెంత మొర పెట్టినా కొన్నారు గాదు. ఇప్పుడు దెబ్బకి దెయ్యం జడిసినట్టు—" అంది అమ్మ.

వొంగి, గోలెంలో వస్తువుల్ని బైటికి తీస్తోంది అమ్మ.

"ఎంత బావున్నాయండీ గిన్నెలు? ఇదేమిటీ, ఇంత పల్చగా రేకుల్లా వున్నాయి? చవగ్గా వొచ్చేయని కొనేశారేమిటి? చవగ్గా వొచ్చిందని గుడ్డిదాన్ని పెళ్లాడితే నెలకి మూడామాల కుండలు పగలగొట్టిందిట."

"అవి మాత్రం చవగ్గా వున్నాయేమిటి? ఏదో, ఇబ్బంది తీరుస్తాయి గదా అని. ఆ సెట్టు చూడు. అందులో అడుగు గిన్నె అన్నం వొండుకోడానికి. మీదది కాఫీ తాగడానికి. అంటే కాఫీ తాగే దగ్గిర్నుంచి అన్నం వొండుకోడంవరకూ కావల్సిన గిన్నెలున్నాయన్నమాట."

"బావుంది. ఎంతైంది వీటన్నిటికీ?"

"ఎంతయితేనేం?"

"ఈ బిందేమిటి ఇంత బరువుగా వుంది!"

"నాలుక్కాలాలపాటు మనుతుంది గదా అని!"

"బావుంది. మరి గిన్నెలు మనక్కర్లేదా యేమిటి?"

"ఆ సెట్టంతా కలిపి పందొమ్మిది రూపాయలన్నర. మొత్తం ఎనిమిదిగిన్నెలు. బాగు లేదూ? ముద్దు ముద్దుగా కూడా వున్నాయి."

"బావుంది. ముద్దుగా ఉండడం దేనికి? దాచుకోడానికా? వాట్ని అమ్మ పొయ్యి మీద పెడ్తే రేప్పొద్దున్నకే కన్నాలు పడిపోతే యెలాగ?" అన్నాడు తమ్ముడు.

చెల్లీ చిట్టిగాడూ గిన్నెలు చూస్తున్నారు.

"వొదలండ్రా, అబ్బ, ఏదో చ్చినా విడ్డూరమే. అయితే ఈ బిందెంత?"

"ఇరవై ఏడురూపాయలన్నర."

"ఓరి బాబోయ్!" అన్నాడు చిట్టిగాడు.

"అంత డబ్బు పెట్టికొనకపోతే ఏమండీ? చిన్న బిందె ఒకటి కొనుక్కుంటే ఏదో మన అవుసరం తీరిపోయేది."

"చిన్న బిందెలయినా ఏంతక్కువ ఖరీదులో ఉన్నాయనా? పదిహేనురూపాయల కొక రేకుబిందె చూపించాడు. అది కొంటే మూడ్రోజులకి సరిగదా అని మరో పదిపోతే పోయేయని ఇదే కొన్నాను."

"అవునివాళ మీకింత డబ్బెక్కడిదీ?"

"ఆ ప్రశ్న అడగొద్దని కొన్నిలక్షలసార్లు చెప్పాను."

"సరే. ఎరగమా యేమిటి? అప్పు తెచ్చుంటారు ఎక్కడో ను - చెప్పేదేమిటి?"

"ఈ గోలెం పట్టికెళ్లి అవతల పారెయ్యండ్రా. వాడు కొనే నీళ్లు దాంట్లో పోసుకుంటే ఉంటాయి. పొద్దున్న తోడుకుంటే సాయంకాలందాకా వుంటాయి!"

"ఎంత?"

"రూపాయి."

"ఏం? గంగాళం కొనకపోయేరూ?"

"కొనలేకపోయేను. పదండి"

అమ్మ ఇటు ఇలా వెళ్తోంది; వీధి గుమ్మంలోంచి "బాబూ!" అని కేక వినపడ్డది.

బిందెలమరామత్తులవాడు!


నాన్న కుర్చీలోంచి లేచి ఉగ్రులైపోయేరు.

"రాస్కెల్! ఇంతసేపుబట్టీ ఏం జేస్తున్నావురా! ఒకగంటలో యిస్తానన్నావు నీదేం నాలికా తాటిపట్టెరా? చెరువుగట్టు మీద చెట్టుకిందని చెప్తావు నీకేమన్నా భయమూ భక్తీ వున్నాయీ? నిన్నా! ఉండు, ఒరే చిన్నా, సైకిలేసుకు వెళ్లి పోలీసుని తీసుకురా, దురద తీర్చేస్తాను!"


# రాజాబ్రాండ్ బంగారు కవరింగ్

## ఆభరణములు

కలరు 10॥ సం॥ గ్యారంటీ




రొండు. బాదం. కాపీ చంద్రహారములు 42 యించి. పేట 1-కి రు. 11/. సాదా నల్లపూసల చైను 18 యించి 1-కి రు. 5/- ఫ్లవర్ నల్లపూసల చైను 18" యించి 1-కి రు. 7/8/- ఆర్డరుతో 800 డిజైనులుగల క్యాటలాగుపంపబడును ప్యాకింగు పోస్టేజి రు. 1-0-0 అదనము.

రాజాగోల్డు కవరింగ్ కంపెనీ;(రిజిష్టర్డు)
రాజాబిల్డింగ్సు, మచిలీపట్నం.


అన్నారు పచారు చేస్తూ.

వాడు జడుసుకుని "తప్పే అయిపోయింది బాబూ! అన్నాడు.

"తప్పా, తప్పన్నరా, ఇలా ఎంతమందిని మోసం చేస్తున్నావు?"

"తమురు చమించాల బాబూ, దగ్గిరని సెప్తేగాని ఎవరూ సామాన్లియ్యరని అలా సెప్పినాను.

అంతేగాని తముర్ని మోసం సెయ్యాలని ఎలా గనుకుంటాం బాబూ! తప్పుగాదు! యియాల బామ్మన సొమ్ము దొంగతినంగా పిడికిడు దిన్నామంటే రేపు మాపిక లెగిరిపోవు బాబూ?" అన్నాడు వాడు వినయంగా.

అమ్మ, చెల్లి, తమ్ముడు, వీడు-ఆశ్చర్య పడి చూస్తున్నారే కాని కదలిక లేదు మాట లేదు. చిట్టిగాడు వాడు తెచ్చిన గిన్నెల్ని పైనా లోపలా చూస్తున్నాడు.

"అయితే మరి ఆలస్యం ఎందుకు చేశావ్?" అన్నారు నాన్న.

"కంటన్మెంటులో బెట్టినాం బాబూ. బండిడు సామాన్లానయి. అయన్నీ ఒక్కపాలే తీసుకురావాలగాని తముర్దొకపాలి అల్లారి దింకోపాలీ రేగలమా బాబూ?

ఎండ వేళప్పటికే మాట్లయిపోనయి తమురివి. కాని యింకా బండెడు సామాన్లున్నయి. అయన్నీ సేస్తప్పటికే యేళయింది."

నాన్న మరేం అనలేదు. "చూసుకోవే, సరిగ్గా వున్నాయో లేదోను!" అన్నారు. అమ్మ గిన్నెలదగ్గర కొచ్చి చూస్తోంది.

"నీపేరు నిజంగా తాంతెంలచ్చుమయ్యో?" అన్నాడు తమ్ముడు.

"తప్పుగాదు. బాబూ, అలాటి మాయలా?"

"బాగానే వున్నాయి." అంది అమ్మ.

"మధ్యాన్నం ఒంటిగంటప్పుడు చెట్టుకింద చూస్తే లేవు. ఊరంతా సైకిలుమీద వెతికాను. ఎక్కడా కనిపించలేదు. పోలీస్ స్టేషను కెళ్లి నీపేరూ ఆనమాళ్ళూ అన్నీ చెప్పొచ్చాను." అన్నాడు తమ్ముడు.

వాడు నవ్వాడు.

ఒక అరనిమిషంవరకూ ఏం మాటలు లేవు.

"బాబూ నా డబ్బిప్పియ్యారూ, ఇంకా సామాన్లున్నాయి!" అన్నాడు వాడు.

"ఇచ్చిరా చిన్నా, నీదగ్గిరున్న దాల్లోంచి రెండున్నర!" అన్నారు నాన్న.

తమ్ముడు డబ్బు తీసి ఇచ్చాడు. వాడు వెళ్లిపోయాడు.

"ఇప్పుడు తెప్పించిన కొత్తగిన్నెలూ అవి దాచేరా?"

"ఊఁ"

"ఏవి, యిలా పట్టండి!"

"ఎందుకూ?"

"అవి పట్టు కెళ్ళి బోషాణప్పెట్లో దాచండి. యివే వాడుతూంటాం."

"అదేమిటండీ?" అంది అమ్మ దిగులుగా.

"పాతవి గట్టిగా వున్నాయిగా, కొత్తవెందుకు కరాబు చెయ్యడం?"

"మరైతే యెందుకవి కొనుక్కోడం?"

"ఇవి లేవనుకొని కొన్నాం. ఉన్నాయిగాబట్టి దాస్తాం."

"ఇవి చాలవని చెప్పటం లేదూ రోజూను"

"రోజూ చెప్తున్నావు గాని సరిపుచ్చుతున్నావుగా, అలాగే చెయ్యి."

"సరిపుచ్చడం అంటే ఇదివరకు పప్పుకీ కూరకీ పులుసుకీ అన్నిటికీ ఒక్కటే గిన్నె వుండేది. ఇప్పుడు మూడుగిన్నెలూ వాడితే ఉన్నవి నాలుగూ నాలుగు రోజులు మనుతాయి." అంది అమ్మ.

"ఎలాగో; నిన్నటివరకూ ఎలా సరిపుచ్చేరో అలాగే వుంచండి. ఆ బిందే, ఈ గంగాళమూ, ఆ సెట్టుగిన్నెలూ పెట్లో దాచండి. ఈ ఏడుంటే అదిఅతిరగయ్యాకమే

# అమ్మ

(15-వ పేజీ తరువాయి)

"సామర్లకోటా? మొదట్నించీ అక్కడేనా?"

"ఆఁ. అక్కడే. మీ దేవూరండి?"

"మాదీ సామర్లకోటే నాయనా!" అనేసి ఆవిడ వంటింటివేపు వెళ్లింది.

నేనూ ఆశ్చర్యంలో మునిగాను. ఏమిటీ పరమరహస్యం? సామర్లకోటావిడ బెంగాలీ వాడైన బిమల్ ముఖర్జీకి భార్య కావడమేమిటి? - ఇంతకీ ఏ కులమో, ఏ నాయుళ్ల తాలూకో కమ్మవాళ్ల తాలూకో అయితే కాకూడదేమిటి? - బ్రాహ్మలే అయితే మటుకు? చదువుకున్నావిడ గదా!... ఏమో! ఎలాటి మైత్రో మరి!

ఆవిడ తిరిగొచ్చింది. "ఆఁ. మరి బెంగాలీ ధారాళంగా మాట్లాడేస్తున్నావే! ఇంత ఎలావొచ్చిందీ?" అన్నది.

"మూడేళ్లబట్టి కలకత్తాలో వుంటున్నాను బంగాలీ నేర్చుకోవాలన్న కుతూహలం కూడా వుండేది మొదట్లో అంచేత వచ్చేసింది."

"అంతే అంతే, ఉద్దేశం ఉంటే దారీ వుంటుంది."

"మరి మీరు మాత్రం? మీరు బెంగాలీ వాళ్లని నమ్మడానికి ఒక్క సెకనుకూడా అలస్యం చెయ్యలేదు నేను! వేషం, భాష ఆచారాలు - టీ - అన్నీ!"

"మడిగట్టుకో. పద."

చాలాసంతోషంతోనూ తృప్తితోనూ లేచాను. ఎంత ఆత్మీయత! ఎరగనిచోట యిద్దరు తెలుగువాళ్లం కలుసుకున్నంత మాత్రాన తెలుగుగడ్డలో మళ్ళా కాలు పెట్టినంత తృప్తిగా వుంది. ఒక్క నిమిషం కాదు - ఒక్క సెకండుకూడా ఇంక బంగాలీ మాట్లాడం కదా! జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ అన్నారు!

కద! గంగాళానికి బదులు గోలెం వాడండి. మిగతావన్నీ మామూలే!"

"సెట్టుగిన్నెల్లో తియ్యండి నాన్నా, పులుసుకీ పప్పుకీను!" అంది చెల్లి.

"రెండూ లేదు ఒకటీ లేదు. కొత్తవుంటే యింకెప్పుడెన్నా పనికొస్తాయి. ఇదివరకెలా వాడుతున్నారో అలాగే వుంచండి. కొత్తవి పెట్లో పెట్టండి. ఏమిరా, పెద్దా చిన్నా, అలా చూస్తారు? ముందు అవి దాచండి!" అన్నారు నాన్న.

అమ్మ అభిమానంగా "దాచుకోండి! మీ అప్పగిన్నె లెవరికీ అక్కర్లేదు!" అంది. ★

అయితేమటుకు - ఏ విషయాన్నీ వొదిలిపెట్టకుండా మాకు దొరికిన ప్రతీ విషయాన్నీ చర్చించాం. నాన్న సంగతి ఆవిడ అడగనూలేదు నేను చెప్పనూలేదు. ఇంక ఆవిడ సంగతీ నేను అడగలేదు.

* * * *

"నువ్వింక లాడ్జిలో ఉంటే ఒప్పుకునేది లేదు."

"అదేమిటి? ఎక్కడుంటేమాత్రం స్నేహం పోతుందటండీ? పైగా యెంత దూరమని? మీయింటి పక్కనేగద! దాసీ దానిచేత కబురంపినా వొస్తానే!"

"అబ్బె! అలా ఏంపనికిరాదు. నువ్వు మాయింట్లో మకాం పెట్టాల్సిందే! ఇంత మహారాజ భవనాన్ని ముఖర్జీగారు నాకు రాసిపోయారు. ఇదంతా నాకెందుకు? నా కొక్కర్తికీ ఇంతెందుకు? నువ్వూ యిక్కడ వుండాల్సిందే."

"మీ కేమన్నా పిచ్చా?"

"అవున్లే. ఇంకో రెండు నిబంధనలున్నాయి. నువ్వు నన్ను పిన్నీ అని పిలవాలి. ఏమండీ యేమిటి? ఎవరో పిల్చినట్టుగా!"

"అలాగేలెండి."

అలాగేలెం డేమిటి. లెండీ పొండిన్నూ! అలాగే పిన్నీ అనాలి. అను!"

"అలాగేలెండి."


"అదుగో మళ్ళా! అను ముందు!"

"అలాగే పిన్నీ!"

"ఇంక మరొకటుంది. నువ్వు హోటలుకు స్వస్తిచెప్పి మా యింట్లోనే భోం చెయ్యాలి."

"ఈనెల పూర్తయిపోనీండి. వొచ్చే ఫస్టు నించీ అన్నీ చేస్తాను."


## కొత్త కార్బైడ్ గాస్ లాంతరు




చాలాకాలం మనకు శ్రేష్టమైనది. మంచి ప్రకాశవంతమైన వెలుతురునిచ్చును. 12 సం॥ లు గ్యారంటి ఖరీదు రు 18/- లు పోస్టేజి ప్యాకింగు రు 5/- లు అదనం. ఈ ఖరీదు 15 రోజుల వరకు మాత్రమే. తరువాత రు 40/- లకు హెచ్చింపబడును.

INTERNATIONAL TRADERS
(A W.) P. Box 9756, CALCUTTA-7.